క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా బలపడాలి



మహబూబాబాద్ రూరల్: ప్రభువైన ఏసుక్రీస్తు ఆశీర్వాదం కోసం ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మికంగా బలపడాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల స్త్రీల మైత్రి అధ్యక్షురాలు రెవరెండ్ కే.విజయకుమారి అన్నారు. కోతకాల పండుగ వేడుకలను జిల్లా కేంద్రంలోని దక్షిణ ఇండియా సంఘం (సీఎస్ఐ) చర్చి పరిశుద్ధ పౌలు దేవాలయంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమవేశానికి రెవరెండ్ కే.విజయకుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గడచిన ఏడాది కాలం మొత్తం కూడా ప్రభువైన ఏసుక్రీస్తు మనలను కాచికాపాడారనే విశ్వాసంతో కృతజ్ఞతార్పణలు చెల్లించటమే కోతకాల పండుగ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ బి.ధర్మయ్య, రెవరెండ్ జేమ్స్, సెక్రటరీ పీజే.వివేకాంద పాల్గొన్నారు.

విద్యావనరుల కేంద్రం తనిఖీ



దంతాలపల్లి: ప్రతి విద్యార్థి వివరాలు తప్పనిసరి రిజిస్టర్ చేయాలని సీఎంఓ ఆజాద్ చంద్రశేఖర్, ఏఎస్ఓ సంతోష్ అన్నారు. మండల కేంద్రంలో గల విద్యావనరుల కేంద్రంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి వివరాలు ప్రభుత్వ, ప్రవేట్ యాజమాన్యాలు యూడీసీ ప్లస్‌లో నమోదు చేసినట్లయితే బడిబయట పిల్లల సంఖ్యను తగ్గించవచ్చన్నారు. దివ్యాంగుల వివరాలు ఐఆర్పీలు సేకరించినట్లయితే వారికి ప్రభుత్వం నుంచి రావల్సిన వివిధ రకాల ప్రభుత్వ పథకాలు చేరుతాయన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు ప్రవీన్, మురళీమోహన్, కవిత, ఐఆర్పీలు మహేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి




కురవి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ కురవిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. బదిలీలు, పదోన్నతుల తర్వాతనే నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వసంత, స్మిత, మాధవి, లావణ్య, విజయ, రజియా, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల వాటాలో అన్యాయం



తొర్రూరు: కృష్ణా జలాల వాటా విషయంలో మాజీ సీఎం కేసీఆర్ ఏపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించి తెలంగాణకు అన్యాయం చేశారని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీసెంటర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు జాటోతు హామ్యానాయక్, పెదగాని సోమయ్య, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, భూసాని రాము పాల్గొన్నారు.

చేతి పంపులకు మరమ్మతులు



మరిపెడ రూరల్: మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో పనిచేయని చేతి పంపులకు సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మండలంలోని మూలనపడిన చేతి పంపులకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చారు. దీంతో మండలంలోని తానంచర్ల, ధరావత్‌తండా, తానంచర్ల హైస్కూల్, అబ్బాయిపాలెం తదితర గ్రామాల్లోని చేతి పంపులన్నీ రిపేరు అయ్యాయి. అందుబాటులోకి వచ్చిన చేతి పంపుల తాగునీటిపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమం

● కార్మిక సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



నెహ్రూసెంటర్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... మోదీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమం సాగుతుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలన్నారు. సమ్మెలో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రేషపల్లి నవీన్, కుంట ఉపేందర్, కొత్తపల్లి రవి, శివ్వారపు శ్రీధర్, హల్‌వత్ లింగ్యా, ఆకుల రాజు, ఎండి మహమూద్, బిల్లకంటి సూర్యం, ఎస్‌కే మధార్, పర్వత కోటేష్‌నాగన్న, భాస్కర్‌రెడ్డి, సమ్మెట రాజమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ఈనెల 16వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీషకు సమ్మెనోటీసును సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కాశేశ్వరీ, తనుజిత, నిర్మల, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

డోర్నకల్: ఈనెల 16న చేపట్టిన గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో డోర్నకల్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉప్పనపల్లి శ్రీనివాస్, మల్లేశం, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గార్ల: బహుళజాతి సంస్థలు, పెట్టుబడి దారులకు బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16 చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు శ్రీనివాసరావ పాల్గొన్నారు.



గార్ల: మాట్లాడుతున్న భాస్కర్

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

నర్సింహులపేట: ఈనెల 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న అన్నారు. సోమవారం మండలంలోని జయపురం శివారు దాసుతండాలో భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు చిర్ర యాకన్న, మండల కమిటీ అధ్యక్షుడు కమలాకర్, సుక్యలాల్ సింగ్, శ్రీనివాస్, లక్పతి, భిక్షం, బాలు, తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

కేసముద్రం: మండల కేంద్రంలోని పద్మశాలీ భవన్‌లో మార్కండేయ జయంతి ఉత్సవాలను పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రరావు, సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీను, మామిడాల శ్రీనివాస్, సామల రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించినప్పుడే సాధించగలుగుతామని పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంకం సోమేష్ అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు అంకం సతీష్, తొర్రూరు డివిజన్ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, నాయకులు జెల్ల శ్రీనువాస్, శ్రీకాంత్, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం: జెండా ఎగురవేస్తున్న సంఘం నాయకులు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని స్థానిక ఆలయ ప్రాంగణంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, ప్రధాన కార్యదర్శి ఆడెపు వెంకన్న, కోశాధికారి పులిపాటి నాగన్న, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

డోర్నకల్ తహసీల్దార్‌గా కృష్ణవేణి



డోర్నకల్: డోర్నకల్ తహసీల్దార్‌గా నియమితులైన కె.కృష్ణవేణి సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కె.నాగభవాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

గార్ల తహసీల్దార్‌గా రవీందర్



గార్ల: గార్ల మండల తహసీల్దార్‌గా రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన స్వాతిబిందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్లారు.

నర్సింహులపేట.. నాగరాజు



నర్సింహులపేట: నర్సింహులపేట తహసీల్దార్‌గా సీహెచ్.నాగరాజు విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన జి.వివేక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు.

సీరోలు.. శారద



కురవి: సీరోలు మండల తహసీల్దార్‌గా శారద బాధ్యతలను స్వీకరించారు. ఆమె భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి బదిలీపై వచ్చారు.

బయ్యారం.. సాధియా సుల్తానా



బయ్యారం: బయ్యారం తహసీల్దార్‌గా సాధియా సుల్తానా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఇమ్మానుయల్ భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు.

గూడూరు.. శ్వేత

గూడూరు: గూడూరు తహసీల్దార్‌గా ఎం.శ్వేత బాధ్యతలు స్వీకరించారు. డీటీ కోమల, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలపారు.

బీసీ రుణాల్లో రజకులకు ప్రాధాన్యం ఇవ్వాలి

కురవి: రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి మదార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పూసపాటి మహేష్ అధ్యక్షతన సంఘం మండల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ రుణాలలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లాండ్రీ వర్కర్స్‌కు మోపెడ్ వాహనాలు ఇవ్వాలని, ఇనాం, అసైన్డ్ భూములకు రక్షణ ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్ నాలుగువందల యూనిట్లకు పెంచాలన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని డిమాండ్ చేశారు. రజక ఫెడరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేయాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం అశోక్, దుగ్గి లక్ష్మీనారాయణ, పున్నం సారయ్య, వరిపెల్లి పూర్ణ, పొడగంటి శేఖర్, అక్కెనపల్లి లింగన్న, మామిడాల భద్రయ్య, పూసపాటి మహేష్, పోచారం వెంకన్న, నరేష్, వీరంపల్లి పృథ్వీరాజ్, మధు, పోచారం దాస్, కందగట్ల శివ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న మదార్

రెండు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్: సీరోలు మండలం పరిధిలోని మన్నెగుడెం క్రాస్ రోడ్డు వద్ద ఆటోలో తరలిస్తున్న రెండు క్వింటాళ్ల బెల్లబెల్లాన్ని డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సంతోష్‌రావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెగుడెం క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో తరలిస్తున్న రెండు క్వింటాళ్ల నల్లబెల్లాన్ని పట్టుకొని ఆటోతోపాటు చిలుకొయ్యలపాడుకు చెందిన ఉప్పలయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోగా వెంకట్‌రాములు అనే వ్యక్తి పారిపోయాడని ఎస్సై తెలిపాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అన్యాక్రాంతమైన భూమిని రక్షించాలి

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో అన్యాక్రాంతమైన దేవాలయ భూమిని రక్షించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గ్రీవెన్‌సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు గొడిశాల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నెల్లికుదురు: సబ్సిడీ ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన పులి శోభన్‌బాబుకు అనంతపూర్ జిల్లా పాత గుంతకల్‌కు చెందిన మాల దివాకర్ 2023 డిసెంబర్ 21న ఫోన్ చేసినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్ర నుంచి ఫోన్ చేస్తున్నాని, ఫర్టిలైజర్ షాపు పెట్టుకోవడానికి రూ.5లక్షలు వస్తాయని చెప్పి శోభన్‌బాబు వద్ద 6దఫాలుగా రూ.4.20లక్షలు తన ఖాతాలోకి జమ చేయించుకున్నాడు. ఇప్పుడు ముఖం చాటేస్తు ఫోన్ తీయడం లేదని బాధితుడు శోభన్‌బాబు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

హద్దుల తొలగింపులో ఇద్దరిపై..

వ్యవసాయ భూమి హద్దులు తొలగించి పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ సోమవారం తెలిపాడు. మండల కేంద్రానికి చెందిన కస్తూరి శ్రీను మండలంలోని మధనతుర్తి గ్రామ శివారులో ఉన్న ఎకరం భూమిలో పత్తి పంట సాగు చేసినట్లు తెలిపాడు. వస్రాం తండాకు చెందిన గుగులోతు శంకర్, అతని భార్య గుగులోతు గండి కలిసి శ్రీను వ్యవసాయ భూమి హద్దులను ధ్వంసం చేయడమే కాకుండా పత్తి పంటను ధ్వంసం చేశారు. బాధితుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుగులోతు శంకర్, గండిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న విజయేందర్

నెల్లికుదురు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విద్యార్థి నిరుద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..10 ఏళ్లుగా ఉద్యోగాల కోసం నిరీక్షించి ఎన్నో ఇబ్బందులు పడిన నిరుద్యోగుల వయో పరిమితి కూడా అయిపోయిందన్నారు. డీఎస్సీని త్వరగా విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారులకు లోకల్ కోర్టు

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని 33/11కేవీ ఉపకేంద్రంలో మంగళవారం విద్యుత్ వినియోగదారులకు లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. లోకల్ కోర్టు కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తామన్నారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసులు మంజూరు వంటి, పలు అంశాలపై వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈలు శశిధర్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈ విజయ్‌కుమార్

సొసైటీ చైర్మన్‌ను తొలగించాలి

బయ్యారం: సొసైటీ నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన చైర్మన్ మధుకర్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలని సొసైటీ డైరెక్టర్లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సొసైటీ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్లు మల్లయ్య, సీతారాంరెడ్డి, కేతమల్లు, శ్రీనివాస్, యశోద మాట్లాడారు. సొసైటీకి సంబంధించిన రూ.54లక్షలు చైర్మన్ సొంత అవసరాలకు వినియోగించుకోవడం సరైందికాదన్నారు. ఇప్పటికైనా సొసైటీలో నాలుగేళ్లుగా నిర్వహించిన ఆర్థిక కార్యకలాపాలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..



తొర్రూరు: పరామర్శిస్తున్న ఝాన్సీరెడ్డి



తొర్రూరు రూరల్: పరామర్శిస్తున్న దయాకర్‌రావు

తొర్రూరు/తొర్రూరు రూరల్: మండలంలోని అమ్మాపురం గ్రామ చెరువులో తాజాగా ఈతకు వెళ్లి మృతి చెందిన యాకూబ్, జంపన్న విద్యార్థులు మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాలకు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామనితెలిపారు. పరామర్శలో వైస్ ఎంపీపీ ఇట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి, నాయకులు హామ్యానాయక్, సంతోష్, రాజశేఖర్, విక్రమ్‌రెడ్డి, ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సీతారాములు, వీరభద్రారావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మరిపెడ: అవమాన భారం భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మరిపెడ శివారు కొత్తండాలో చోటు చేసుకుంది. రెండో ఎస్సై మౌలాన కథనం ప్రకారం.. పాతకక్షల నేపథ్యంలో తండాకు చెందిన అజ్మీరా నర్సింహ, అతడి కుమారుడు శ్రీనుపై అదే తండాకు చెందిన భూక్య వీరన్న, రవి.. ఈ నెల 8వ తేదీన దాడికి పాల్పడ్డారు. దీంతో 9వ తేదీన శ్రీను అవమానం భరించలేక పురుగులమందు తాగాడు . గమనించిన కుటుంబీకులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. తండ్రి నర్సింహ ఫిర్యాదు మేరకు వీరన్న, రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

సంక్షిప్త సమాచారం

సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలి



నెహ్రూసెంటర్: కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్ లకావత్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో ఎలుకల ఘటనలో వైద్యులను బాధ్యులుగా చేయడం సరికాదన్నారు.

ఇంటింటి ప్రచారం

నర్సంపేట రూరల్ : త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానం యోగీశ్వరుల స్వామి రచించినత్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను మాఘమాసం ప్రత్యేకతని పురస్కరించుకొని నర్సంపేట మండలంలోని బానోజీపేట, దాసరిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి మాట్లాడారు. మాఘమాసం శుక్ల చతుర్దశి శివరాత్రిగా నిర్ణయించారని, పూర్వం నిరాకర పరమాత్మకు ఈశ్వర లింగంగా చూపించారన్నారు. అలాగే మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రజిత, వీరస్వామి, లలిత, సుమలత, సుష్మ, హేమలత, పాపక్క, నవ్యశ్రీ, రేఖ,స్వరూప, వీరలక్ష్మీ, సారయ్య, హిందుశ్రీ, ధనలక్ష్మీ, చిన్నయిదొర, హర్షవర్ధన్, ఆర్యవర్ధన్, ధన్వికా రవి,కావ్య, హర్షిత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు


మరిపెడ రూరల్: మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని మూన్యతండాలో బంజారుల ఆరాధ్యదైవం అయిన బంగారు మైసమ్మను సోమవారం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ భాస్కర్, తండ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ



గార్ల: గార్ల మండల ఎంపీపీగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని తన చాంబర్‌లో భట్టు నాగరాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగరాజును ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, గుండా వెంకటరెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు సన్మానించారు.

పాలాభిషేకం



డోర్నకల్: సేవాలాల్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించడాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, ఎంపీటీసీ సభ్యులు భూక్యా శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్, బాలునాయక్, ఎర్ర శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



కేసముద్రం: ఖమ్మంలో మార్చి 3,4,5వ తేదీలలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ పార్టీల ఆధ్వర్యంలో ఐక్యంగా నిర్వహించే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి మలుకూరి జగ్గన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, యాకయ్య, ఆవుల కట్టయ్య, సత్యం, మల్లేష్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: నీళ్లకోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నేడు చేపట్టనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

మాజీ వార్డు సభ్యుడి మృతి

గార్ల: మండలం లోని ముల్కనూరు పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అంజనాపురం గ్రామానికి చెందిన వాంకుడోత్ మోతీలాల్ (55) సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రామ్‌జీ, ఆళ్ల సాంబశివరావు, సుజ్ఞానప్రసాద్, కోటేశ్వరరావు, కత్తి సత్యం, రమేష్, శివాజీ, తదితరులు సంతాపం ప్రకటించారు.

గుండెపోటుతో ఏఎంసీ కార్యదర్శి..



సాలయ్య (ఫైల్)

తొర్రూరు: తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పులిగిల్ల సాలయ్య (59) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన రెండేళ్లుగా తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతికి ఏఎంసీ సిబ్బంది, స్థానికులు సంతాపం తెలిపారు.

వైభవంగా దేవతామూర్తుల శోభాయాత్ర



మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులో శ్రీలలితాదేవి, శివలింగ, నంది, మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకల్లో భాగంగా దేవతామూర్తుల శోభాయాత్ర సోమవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, దేగల సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, కౌన్సిలర్ బి.నీరజారెడ్డి, విజయసారథి, జయసారథిరెడ్డి, గోపి, శ్రీధర్, మాధవ్, అంజయ్య, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.